TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 15 గురువారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 157 తెలుగువారి పత్రిక..... మీ కోసం

కమలంలో ఎమ్మెల్సీ కుస్తీ..
రాంచందర్‌రావుకే మొగ్గు

- తెలంగాణలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలపై బీజేపీ ఫోకస్
- హైదరాబాద్ స్థానం నుంచి బలంగా వినిపిస్తున్న రాంచందర్‌రావు పేరు
- రెండు సీట్లకు పెద్ద సంఖ్యలో పోటీ పడుతున్న ఆశావహులు
- అభిప్రాయ సేకరణ పూర్తి చేసిన కమిటీలు.. త్వరలో అధిష్ఠానానికి నివేదిక
- ఒక స్థానాన్ని బీసీ వర్గానికి కేటాయించే యోచనలో పార్టీ నాయకత్వం

తీహార్ జైలుకు వెళ్లిన
సీజేపీనేతలకు బాసటగా రాహుల్ గాంధీ

- జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన సీజేపీ నేతలకు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ
- అరెస్టులను తీవ్రంగా ఖండించిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- త్రివర్ణ పతాకాన్ని ఎగరేయడం నేరం కాదని వ్యాఖ్య

మమతా బెనర్జీపై దాడికి యత్నం..
కత్తితో దూసుకొచ్చిన మహిళ

- మమతా బెనర్జీపై కత్తితో దాడికి యత్నం.. కలకలం
- కోల్‌కతా నివాసం నుంచి బయటకు వస్తుండగా ఘటన
- మహిళను అడ్డుకుని పోలీసులకు అప్పగించిన టీఎంసీ కార్యకర్తలు
- మమత భద్రతా ఏర్పాట్లపై టీఎంసీ నేతల తీవ్ర ఆందోళన

జనసేనలో చేరిన వంగవీటి రాధా..
విజయవాడ మేయర్ రేసులో ఉంటారా

కండువా కప్పి ఆహ్వానించిన పవన్ కల్యాణ్

విజయవాడ మేయర్ రేసులో రాధా పేరు

జనసేనలో చేరిన తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్

హైదరాబాద్‌లో సమాఖ్య బిజినెస్ సమ్మిట్..

- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను చేస్తామన్న సీఎం
- దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యమని వెల్లడి
- కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలని వ్యాఖ్య

తెలంగాణ మంజీరాఅక్టోబరు 14

2047వ సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈరోజు 'సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై తమ ప్రభుత్వ దార్శనికతను వివరించారు.ఈ భారీ లక్ష్య సాధనలో భాగంగా 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధిచేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్ర ప్రగతి ప్రణాళికలు ఉన్నాయని, ఈ లక్ష్య సాధనకు కేంద్ర, రాష్ట్రాల సహకారం అవసరమని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని... అభివృద్ధి విషయంలో కాదని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం 'జఖ=జు,్రాఖ=జు, =ూ=జు' అనే త్రిముఖ వ్యూహాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఐటీ, సేవల కోసం 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ' , ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య తయారీ రంగం కోసం 'పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ' మిగిలిన ప్రాంతాల్లో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ కోసం 'రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ' జోన్లను అభివృద్ధి చేస్తామన్నారు.

ఎన్నికల ముందు ఇరాన్‌పై దాడి
ట్రంప్, నెతన్యాహు మధ్య రహస్య చర్చలు!

ఎన్నికల ముందు ఇరాన్‌పై సైనిక చర్యకు ట్రంప్, నెతన్యాహు చర్చలు

ఇరాన్ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తోందని నెతన్యాహు ఆందోళన

ముందుకెళ్లండి అని చెప్పి.. సలహాదారులతో మాట్లాడి వెనక్కి తగ్గిన ట్రంప్

సైనిక చర్యకు అమెరికా రక్షణ మంత్రి మొగ్గు, ఇతర సలహాదారుల వ్యతిరేకత

భారత్‌తో సంబంధాలు మళ్లీ గాడిన పడుతున్నాయి:

కెనడా విదేశాంగ మంత్రి

నిజ్జర్ హత్య తర్వాత భారత్‌తో సంబంధాలు మెరుగుపడ్డాయన్న మంత్రి

ఖలిస్థానీ నినాదాలపై సమతుల్యం పాటించాల్సి ఉందన్న అనితా ఆనంద్

బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా గుర్తించిన కెనడా ప్రభుత్వం

డిసెంబర్‌లో కెనడాలో ప్రధాని మోదీ పర్యటించే అవకాశం

02

రేవంత్ రెడ్డి పాలమూరు ద్రోహి..
మళ్లీ ఈ జిల్లాలో వలసలుమొదలైనయి

తెలంగాణ మంజీరాఅక్టోబరు 14

కేసీఆర్ ఎప్పుడో చెప్పారు.. కాంగ్రెసోళ్లు గెలిస్తే రైతు బంధుకు రాం రాం.. దళిత బంధుకు జై భీమ్.. అయిందా మరి ఇప్పుడు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. గద్వాల రైతుల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టిండు. రైతు బీమా బంద్ పెట్టిండు. 24 గంటల కరెంట్ 7 గంటలకు వచ్చేసింది.. కళ్యాణ లక్ష్మి పిల్లలు పుట్టినంక వస్తుంది.. కేసీఆర్ ఉన్నప్పుడు కల్యాణలక్ష్మి పెళ్లికి వచ్చింది.. రేవంత్ రెడ్డి వచ్చినంక పిల్లలు పుట్టిన తర్వాత వచ్చింది. తులం బంగారం ఇస్తమన్నరు.. ఉత్తదైపోయిందా.. లేదా..? అని ఎద్దేవా చేశారు.

కమిషన్ల కోసమే సింగరేణిని దోచుకుంటున్నారు
రేవంత్ ప్రభుత్వంపై
కేటీఆర్ ఫైర్

- వాటాలు తేలకపోవడం వల్లే నైని టెండర్లు రద్దు చేశారని విమర్శ
- సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరుతో రూ.10,000 కోట్ల కుంభకోణం జరిగిందన్న కేటీఆర్
- సింగరేణి అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామని వెల్లడి

తెలంగాణ మంజీరాఅక్టోబరు 14

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం సింగరేణి సంస్థను పంచుకొని దోచుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు (కేటీఆర్) ఆరోపించారు. సింగరేణిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం శ్రద్ధ లేదని, ఆయన పాలనలో సంస్థ భ్రష్టుపట్టిపోతోందని విమర్శించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో అక్టోబర్ 14న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సింగరేణి కార్మిక గర్జన' సభలో ఆయన ప్రసంగించారు.కమిషన్ల లెక్కలు తేలకపోవడం వల్లే నైని టెండర్లను ప్రభుత్వం రద్దు చేసిందని కేటీఆర్ ఆరోపించారు. నైని కుంభకోణాన్ని ఆపి రూ.30,000 కోట్లు ఆదా చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. ప్రభుత్వ పెద్దల మధ్య వాటాలు తేలనప్పుడే ఇలాంటి కుంభకోణాలు బయటకు వస్తాయని ఎద్దేవా చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధన పేరుతో సింగరేణిలో సుమారు రూ.10,000 కోట్ల భారీ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. దీనితో పాటు సోలార్, జిలెటిన్ స్టిక్స్ కొనుగోళ్లు, మరో నాలుగైదు అంశాల్లోనూ పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు.సింగరేణి కార్మికుల జీవితాలను నాశనం చేస్తున్న ఈ అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామని కేటీఆర్ వెల్లడించారు. ఇప్పటికే సింగరేణిలో జరుగుతున్న దోపిడీపై చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి సైతం ముఖ్యమంత్రికి లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

ఎన్నికల ముందు ఇరాన్‌పై దాడి ట్రంప్, నెతన్యాహు మధ్య రహస్య చర్చలు!

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మంజీరాఅక్టోబరు 14

అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసే కీలక పరిణామం ఒకటి తెరపైకి వచ్చింది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇరాన్‌పై కొత్తగా సైనిక చర్య చేపట్టే అంశంపై ఇరు దేశాల నేతలు చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల కథనాలు వెల్లడిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మధ్య గత వారం ఈ కీలక సంభాషణలు జరిగినట్లు పలువురు అధికారులు తెలిపారు. ఈ పరిణామం మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలను కమ్ముకునేలా చేస్తోంది.ఇజ్రాయెల్ నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఇరాన్ తన అణు కార్యక్రమానికి సంబంధించిన కొన్ని భాగాలను పునరుద్ధరించే ప్రయత్నాల్లో ఉందని నెతన్యాహు, ట్రంప్‌కు వివరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పికాక్స్ మౌంటెన్' వంటి ప్రదేశాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సైనిక చర్యను పునఃప్రారంభించేందుకు నెతన్యాహు తీవ్ర ఆసక్తి చూపారని, దీనిపై ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆయనకు చెప్పినట్లు ఒక అమెరికా అధికారి పేర్కొన్నారు. అయితే, ట్రంప్ దీనిపై ఎటువంటి కచ్చితమైన హామీ ఇవ్వలేదని సమాచారం.మొదట ఈ ఆలోచనకు ట్రంప్ సానుకూలంగా ఉన్నప్పటికీ, తన సలహాదారులతో సంప్రదించిన తర్వాత వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, సెంట్రల్ కమాండ్ నాయకత్వం సైనిక చర్యకు మొగ్గు చూపగా, ట్రంప్ సలహాదారుల్లో మెజారిటీ సభ్యులు మాత్రం ప్రస్తుతానికి ఆర్థిక ఆంక్షల ఒత్తిడిని కొనసాగించడమే మేలని సూచించినట్లు సమాచారం. అమెరికా మధ్యంతర ఎన్నికలకు ముందు ఇరాన్‌పై దాడి చేయబోమని ట్రంప్ బహిరంగంగా ప్రకటించడానికి ముందే ఈ చర్చలు జరగడం గమనార్హం.ఈ పరిణామం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇజ్రాయెల్‌లో అక్టోబర్ 27న, అమెరికాలో నవంబర్ 3న మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి సమయంలో ఇరాన్‌పై భారీ సైనిక చర్యకు దిగితే, అది రెండు దేశాల ఎన్నికల్లోనూ ప్రధాన ప్రచారాంశంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల వైఖరిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలిలి-ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్‌లి.

కరీంనగర్ తెలంగాణ మంజీరా

చీఎవీ ఉద్యోగుల ప్రధాన సమస్యలపై కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం ముందు చేస్తున్న నిరసన దీక్షా శిబిరాన్ని బుధవారం ఏఐవైఎఫ్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శియుగంధర్‌లి మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని,కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారుపెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలను పెంచాలని,ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉద్యోగులకు పీఎఫ్ (గ్రాఫీ), ఈఎస్ఐ (జూ×) సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలనిఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా సౌకర్యం,ప్రతి నెలా నిర్ణీత తేదీన జీతాలు చెల్లించాలి. ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేసి ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులు, ప్రసూతి సెలవులు ఇవ్వాలనిఉద్యోగులపై పని ఒత్తిడిని తగ్గించి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. ఉద్యోగుల సర్వీసుకు తగిన పదోన్నతులు కల్పించాలి.ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగులందరికీ రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే యూనియన్లతో చర్చలుజరపాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు జువ్వాజి తిరుపతి, డాక్టర్ శ్రావణి, సౌమ్య, సంధ్యారాణి, డాక్టర్ పుల్లారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ దుర్గా భవానీ దేవి ఆలయానికి పోటెత్తిన భక్తజనం..

వైష్ణవీ రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు!

కరీంనగర్ తెలంగాణ మంజీరా

కరీంనగర్ నగునూర్ గ్రామంలో వెలసిన శ్రీ దుర్గా భవానీ దేవి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గ భవానీ దేవి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. ఆలయ ప్రాంగణమంతా "జై భవానీ.. జై జై భవానీ" నామస్మరణతో మారుమోగింది.గరుడ వాహనంపై ' అమ్మవారు పసుపు రంగు పట్టు చీరను ధరించి, విశేషంగా వైష్ణవీ దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దివ్య దర్శనమిచ్చారు. గరుడ వాహనంపై శోభాయమానంగా కొలువుదీరిన జగన్మాతను దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి (డిస్ట్రిక్ట్ జడ్జి) శ్రీ దుర్గా భవానీ దేవిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వారికి ఘనస్వాగతం పలికిన నిర్వాహకులు, ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు. పూజల అనంతరం వేదపండితులు న్యాయమూర్తికి వేదాశీర్వచనం తో పాటు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



తీహార్ జైలుకు వెళ్లిన సీజేపీనేతలకు బాసటగా రాహుల్ గాంధీ

తెలంగాణ మంజీరాఅక్టోబరు 14 మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపినందుకు అరెస్టయిన కాక్‌రోచ్ జనతా పార్టీ (జజీూ) నేతలకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతుగా నిలిచారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ జాతీయ జెండాను ఎగురవేయడం నేరం కాదని, ఇందుకోసం యువతను జైల్లో పెట్టడం పిరికిపంద చర్య అని ఆయన తీవ్రంగా విమర్శించారు.చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ... నిరసన ప్రదేశం కాదని ఇటీవల ప్రకటించిన జంతర్ మంతర్‌లోకి ప్రవేశించారనే ఆరోపణలపై సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదయం వారిని కోర్టులో హాజరుపరచగా... న్యాయస్థానం వారికి ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. గతంలో ఒకసారి అరెస్టయి, శాంతి ఒప్పందం (పీస్ బాండ్)పై సంతకం చేసి విడుదలైన వీరు... ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించినందున కస్టడీకి పంపినట్లు పోలీసులు తెలిపారు. వీరితో పాటు అరెస్టయిన అజింక్యా షిండే వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలయ్యారు.ఈ అరెస్టులపై రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "జంతర్ మంతర్ భారత ప్రజలది. దానిని మేం తిరిగి స్వాధీనం చేసుకుంటాం. విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, ఇండియా కూటమి.. అందరిదీ ఒకే లక్ష్యం. అదే పౌరుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అని పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు అరవింద్ కేజ్రీవాల్, ఎంకే స్టాలిన్, అభిషేక్ బెనర్జీ, ఆదిత్య థాకరే వంటి పలువురు విపక్ష నేతలు కూడా ఈ అరెస్టులను ఖండించారు. తమకు మద్దతు ప్రకటించినందుకు రాహుల్ గాంధీకి సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ధన్యవాదాలు తెలిపారు.

మమతా బెనర్జీపై దాడికి యత్నం.. కత్తితో దూసుకొచ్చిన మహిళ

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మంజీరాఅక్టోబరు 14

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీపై కత్తితో దాడికి యత్నం జరగడం కోల్‌కతాలో తీవ్ర కలకలం రేపింది. మంగళవారం సాయంత్రం ఆమె కాళీఘాట్‌లోని తన నివాసం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. వెంటనే అప్రమత్తమైన పార్టీ కార్యకర్తలు, భద్రతా సిబ్బంది ఆ మహిళను అడ్డుకోవడంతో మమతకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ ఘటన ఆమె భద్రతా ఏర్పాట్లపై తీవ్ర ఆందోళనలకు దారితీసింది.వివరాల్లోకి వెళితే.. మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో తన నివాసానికి సమీపంలోని దుర్గా పూజా మండపాన్ని ప్రారంభించేందుకు మమతా బెనర్జీ బయటకు వచ్చారు. అదే సమయంలో ఓ మహిళ ఆమె భద్రతా వలయాన్ని ఛేదించుకుని దగ్గరికి వచ్చేందుకు ప్రయత్నించింది. తాను మమత మేనకోడలినని, ఆమెను 'పిషి' (అత్త) అని పిలుస్తూ ముందుకు దూసుకొచ్చింది. మద్యం మత్తులో ఉన్న ఆమె, మమతను అసభ్య పదజాలంతో దూషిస్తూ రోడ్డుపై పడుకుని హంగామా సృష్టించింది.వెంటనే స్పందించిన టీఎంసీ కార్యకర్తలు ఆమెను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. తనిఖీ చేయగా ఆమె తన చీరలో ఓ కత్తిని దాచిపెట్టినట్లు గుర్తించారు. ఈ ఘటనపై టీఎంసీ రాజ్యసభ ఎంపీ డోలా సేన్ కాళీఘాట్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నిందితురాలిని 38 ఏళ్ల తన్నిష్ఠా సాహా (పోలీసు రికార్డుల్లో అనుసుయా సాహా)గా గుర్తించారు. ఆమె సివిక్ వాలంటీర్‌గా పనిచేస్తోందని, డ్రగ్స్‌కు బానిసగా స్థానికంగా పేరుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనను కోల్‌కతా పోలీసులు ధ్రువీకరించారు. అనుసుయా సాహా.. మమతను అడ్డగించి వాగ్వాదానికి దిగిన మాట వాస్తవమేనని తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బంది ఆమెను వెంటనే అదుపులోకి తీసుకున్నారని, టీఎంసీ సభ్యుల ఫిర్యాదు మేరకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. 'ం' కేటగిరీ భద్రత కలిగిన మమతా బెనర్జీ వద్దకు ఓ మహిళ కత్తితో ఇంత దగ్గరగా ఎలా రాగలిగిందని టీఎంసీ నేతలు భద్రతా వైఫల్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన తర్వాత మమతా బెనర్జీ తన కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగించి, దుర్గా పూజా మండపాన్ని ప్రారంభించారు.

జనసేనలో చేరిన వంగవీటి రాధా.. విజయవాడ మేయర్ రేసులో ఉంటారా

తెలంగాణ మంజీరాఅక్టోబరు 14 మొదటిపేజీ తరువాయి

మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరారు. బుధవారం అమరావతిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్ కూడా జనసేనలో చేరారు. ఈ పరిణామంతో విజయవాడ మేయర్ అభ్యర్థిగా రాధాకృష్ణ పేరు తెరపైకి వచ్చింది.విజయవాడ మేయర్ పదవికి రాధాకృష్ణ పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, మేయర్ సీటును కూటమిలో జనసేనకు కేటాయిస్తారా? అన్నది ఇంకా స్పష్టం కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి రాధాకృష్ణ కృషి చేశారు. వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత టీడీపీతో కలిసి పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు జనసేనలో చేరడంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది.మరోవైపు, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, జడ్పీ ఛైర్మన్ల పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే గెజిట్‌లు విడుదల చేసింది. ఈ తరుణంలో రాధా చేరికకు ప్రాధాన్యం ఏర్పడింది.స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై కూటమి నేతలు చర్చలు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్ సమావేశమయ్యారు. విజయవాడలోని 86 డివిజన్లలో 35 స్థానాలు తమకు కేటాయించాలని జనసేన కోరుతున్నట్లు సమాచారం. అయితే, 15 స్థానాలు ఇచ్చేందుకు టీడీపీ సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సీట్ల పంపకాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

కమిషన్ల కోసమే సింగరేణిని దోచుకుంటున్నారు: రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో అక్టోబర్ 14న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సింగరేణి కార్మిక గర్జన' సభలో ఆయన ప్రసంగించారు.కమిషన్ల లెక్కలు తేలకపోవడం వల్లే నైని టెండర్లను ప్రభుత్వం రద్దు చేసిందని కేటీఆర్ ఆరోపించారు. నైని కుంభకోణాన్ని ఆపి రూ.30,000 కోట్లు ఆదా చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. ప్రభుత్వ పెద్దల మధ్య వాటాలు తేలనప్పుడే ఇలాంటి కుంభకోణాలు బయటకు వస్తాయని ఎద్దేవా చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధన పేరుతో సింగరేణిలో సుమారు రూ.10,000 కోట్ల భారీ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. దీనితో పాటు సోలార్, జిలెటిన్ స్టిక్స్ కొనుగోళ్లు, మరో నాలుగైదు అంశాల్లోనూ పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు.సింగరేణి కార్మికుల జీవితాలను నాశనం చేస్తున్న ఈ అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామని కేటీఆర్ వెల్లడించారు. ఇప్పటికే సింగరేణిలో జరుగుతున్న దోపిడీపై చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి సైతం ముఖ్యమంత్రికి లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అధికార పార్టీ నేతలు ఒకరినొకరు కాపాడుకుంటూ, కమిషన్ల కోసం సింగరేణిని కొల్లగొడుతున్నారని ఆయన మండిపడ్డారు. సింగరేణిలో జరుగుతున్న అవకతవకలపై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

కమలంలో ఎమ్మెల్సీ కుస్తీ..

మొదటిపేజీ తరువాయి

రాంచందర్‌రావుకే మొగ్గు

తెలంగాణ మంజీరాఅక్టోబరు 14

తెలంగాణలో జరగబోయే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియను భారతీయ జనతా పార్టీ ముమ్మరం చేసింది. ఈసారి టికెట్ల కోసం గతంలో ఎన్నడూ లేనంతగా ఆశావహులు పోటీ పడుతుండటంతో, ఎంపిక ప్రక్రియ ఆసక్తికరంగా మారింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్సీ, పార్టీ సీనియర్ నేత ఎన్. రాంచందర్‌రావు పేరు బలంగా వినిపిస్తున్నప్పటికీ, పలువురు సీనియర్లు గట్టిగా లాబీయింగ్ చేస్తుండటంతో పార్టీలో ఉత్కంఠ నెలకొంది.ఈ రెండు స్థానాలకు సంబంధించి ఆశావహుల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు బీజేపీ రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. మంగళవారం ఈ కమిటీలు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల నుంచి అభిప్రాయాలను స్వీకరించాయి. ఈ నివేదికలను బుధవారం రాష్ట్ర నాయకత్వానికి అందజేయనున్నాయి.మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల స్థానానికి సుమారు 13 మంది, నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానానికి ఏడుగురు నేతలు పోటీలో ఉన్నారు. హైదరాబాద్ స్థానానికి రాంచందర్‌రావుతో పాటు పార్టీ అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్, డోకూరి పవన్‌కుమార్, గౌతమ్ రావు, శ్రీవర్ధన్ రెడ్డి వంటి నేతలు టికెట్ ఆశిస్తున్నారు. అయితే, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తన అనుచరుడైన పవన్‌కుమార్‌కు టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు సమాచారం.మరోవైపు నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానాన్ని బీసీ అభ్యర్థికి కేటాయించాలనే యోచనలో పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ స్థానం కోసం పీఆర్‌టీయూ నేత భిక్షంగౌడ్, పుల్లారావు యాదవ్, డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, కాసం వెంకటేశ్వర్లు తదితరులు పోటీ పడుతున్నారు.రాష్ట్ర నాయకత్వం కమిటీల నివేదికలను పరిశీలించి, ప్రతి స్థానానికి ముగ్గురి పేర్లతో ఒక జాబితాను సిద్ధం చేసి జాతీయ నాయకత్వానికి పంపనుంది. దసరా పండుగ తర్వాత తుది అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ వ్యూహం ప్రకారం, ఒక స్థానాన్ని ఓపెన్ కేటగిరీకి, మరొకటి బీసీ వర్గానికి కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 2027లో ఎన్నికలు జరగనున్నాయి.

భారత్‌తో సంబంధాలు మళ్లీ గాడిన పడుతున్నాయి: కెనడా విదేశాంగ మంత్రి

తెలంగాణ మంజీరాఅక్టోబరు 14 మొదటిపేజీ తరువాయి

ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత తీవ్రంగా దెబ్బతిన్న భారత్-కెనడా ద్వైపాక్షిక సంబంధాలు ఇప్పుడు మళ్లీ గాడిన పడుతున్నాయని, క్రమంగా బలపడుతున్నాయని కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ అన్నారు. ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య సంబంధాలలో చోటుచేసుకుంటున్న ఈ మార్పును ఆమె ఒక "ఆహ్వానించదగ్గ పరిణామం"గా అభివర్ణించారు.వాణిజ్యం, పర్యాటకం, విద్య వంటి రంగాల్లో ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు చాలా లోతుగా, బలంగా ఉన్నాయని ఆనంద్ తెలిపారు. రాబోయే దశాబ్దంలో అమెరికాయేతర దేశాలతో వాణిజ్యాన్ని రెట్టింపు చేసుకోవాలని కెనడా లక్ష్యంగా పెట్టుకుందని, ఈ నేపథ్యంలో 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచంలో ఆరవ అతిపెద్ద శక్తిగా ఉన్న భారత్ తమకు ఎంతో ముఖ్యమని ఆమె నొక్కిచెప్పారునిజ్జర్ హత్య ఉదంతంపై మాట్లాడుతూ.. కెనడా గడ్డపై ఒక కెనడా పౌరుడి హత్యకు సంబంధించిన కేసులో న్యాయపరమైన విచారణ కొనసాగుతోందని ఆమె స్పష్టం చేశారు. చట్టబద్ధ పాలన, దేశీయ భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భారత ప్రభుత్వంతో చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించామని, ఇందులో భాగంగానే 'బిష్ణోయ్ గ్యాంగ్'ను ఉగ్రవాద సంస్థగా గుర్తించామని వెల్లడించారు.కెనడాలో నిరసనల సందర్భంగా ఖలిస్థాన్ అనుకూల నినాదాలు, ఇందిరా గాంధీ హత్యను ప్రస్తావించడం వంటి ఘటనలపై అడిగిన ప్రశ్నకు.. కెనడాలో భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రజా భద్రతకు మధ్య సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని బదులిచ్చారు. ఈ అంశాన్ని దేశ ప్రజా భద్రత, న్యాయశాఖ మంత్రులు పర్యవేక్షిస్తున్నారని, తన దృష్టి అంతా విదేశీ సంబంధాలపైనే ఉందని ఆమె వివరించారు.కెనడా ప్రధాని మార్క్ కార్నీ, భారత ప్రధాని నరేంద్ర మోదీతో తన సంబంధానికి ఎంతో విలువ ఇస్తారని అనితా ఆనంద్ చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్‌లో కెనడా పర్యటనకు రానున్న ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు తాము ఎదురుచూస్తున్నామని ఆమె వెల్లడించారు. ఇప్పటికే ఇరు దేశాల రాయబార కార్యాలయాలను బలోపేతం చేశామని, ఇరు దేశాల నేతలు క్రమం తప్పకుండా సమావేశమవుతూ సంబంధాలను మెరుగుపరుస్తున్నారని గుర్తుచేశారు. కెనడా గడ్డపై ఒక కెనడా పౌరుడి హత్యకు సంబంధించిన కేసులో న్యాయపరమైన విచారణ కొనసాగుతోందని ఆమె స్పష్టం చేశారు. చట్టబద్ధ పాలన, దేశీయ భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భారత ప్రభుత్వంతో చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించామని, ఇందులో భాగంగానే 'బిష్ణోయ్ గ్యాంగ్'ను ఉగ్రవాద సంస్థగా గుర్తించామని వెల్లడించారు.కెనడాలో నిరసనల సందర్భంగా ఖలిస్థాన్ అనుకూల నినాదాలు, ఇందిరా గాంధీ హత్యను ప్రస్తావించడం వంటి ఘటనలపై అడిగిన ప్రశ్నకు.. కెనడాలో భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రజా భద్రతకు మధ్య సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని బదులిచ్చారు.

బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మంజీరాఅక్టోబరు 14

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న వేళ ఆమె అమ్మవారి సన్నిధికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పర్యటన కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు ఆమెకు స్వాగతం పలికారు.అనంతరం ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర హోంమంత్రి అనిత, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ ఆమెను ఆలయంలోకి ఆహ్వానించారు. గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, వేద పండితులు రాష్ట్రపతికి వేదాశీర్వచనాలు అందించారు. ఆలయ అధికారులు ఆమెకు పట్టువస్త్రాలు, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులను రాష్ట్రపతి ఆప్యాయంగా పలకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ఆమె ముందుకు సాగారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

రేవంత్ రెడ్డి పాలమూరు ద్రోహి..

మళ్లీ ఈ జిల్లాలో వలసలుమొదలైనయి

తెలంగాణ మంజీరాఅక్టోబరు 14 మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి పాలమూరు ద్రోహి అన్నారు హరీశ్ రావు. ఇయ్యాళ్ల పాలమూరు బిడ్డ అని చెప్పుకునే అర్హత రేవంత్ రెడ్డికి లేదు. ఎందుకంటే నువ్వు పాలమూరు ఎత్తిపోతలను పండబెట్టినవ్.. నీళ్లు ఇయ్యలేదు. మళ్లీ పాలమూరు జిల్లాలో వలసలు మొదలైనయి. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలకు వచ్చే మాట ఒక్కటే. నిరంజనన్న మీకు అండగా ఉన్నరు.. హనుమంతు అద్భుతంగా పనిచేస్తున్నడు. కేశవ్ ఉండనే ఉన్నారు.. అలంపూర్ ఎమ్మెల్యే మీ పక్కనే ఉన్నారు. ఏ ఆపద వచ్చినా మీకు ఎమ్మెల్యే తయారుగా ఉండనే ఉన్నడు. ఒక్క ఏడాది ఏడాదిన్నర కష్టపడండి. మీ అందరినీ కాపాడుకునే బాధ్యత మాది. ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చినా మేమంతా మీకు అండగా ఉంటాం. మిమ్మల్నందరినీ కాపాడుకునే బాధ్యత మాది..

పీఐసీ కమిటీ 54 అంశాలకు ఆమోదం

-రుణాల మంజూరు, వసూళ్లు, డిపాజిట్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

-రైతులకు, ఖాతాదారులకు సేవలందించాలి-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్

జిల్లాలో సహకార బ్యాంకుల ద్వారా రైతులకు, ఖాతా దారులకు మెరుగైన సేవలు అందిం చాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికా రులకు సూచించారు. రైతులకు అవ సరమైన రుణాలను సకాలంలో మంజూరు చేయడంతో పాటు, రుణాల వసూళ్లు,డిపాజిట్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బుధవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో జిల్లా కలెక్టర్, బ్యాంకు పర్సన్ ఇంచార్జ్ కమిటీ చైర్మన్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన పీఐసీ సమావేశం, జిల్లా స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. పర్సన్ ఇన్ చార్జి కమిటీ సమావేశంలో 54 ఎజెండా అంశాలకు కమిటీ ఆమోదం తెలిపారు. జిల్లా స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ సమావేశంలో బ్యాంకు కార్యకలాపాలు, రైతులకు అందిస్తున్న సేవలు, రుణాల మంజూరు, రుణాల వసూళ్లు, డిపాజిట్ల సేకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం పంట రుణాలు, ఇతర రుణ సదుపాయాలను సకాలంలో అందించాలని తెలిపారు. బ్యాంకు ఆర్థిక పరిస్థితి, వ్యాపార లావాదేవీలు, నిర్దేశిత లక్ష్యాల సాధనలో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, బ్యాంకు నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు.బ్యాంకు అభివృద్ధితో పాటు రైతుల ఆర్థిక ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ, సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, రికవరీ శాతం తక్కువగా ఉన్న రామాయంపేట, సంగారెడ్డి లోకల్ బ్రాంచ్, ఝరాసంగం, శంకరంపేట-ఆర్, సిద్దిపేట-2 శాఖల అధికారులకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీసీబీ బ్యాంకు సీఈఓ ఎం. సురేష్, నాబార్డ్ డీడీఎం ఎం.వి. కృష్ణ తేజ, జనరల్ మేనేజర్లు కె. జనార్ధన్, జి. శ్రీనివాస్, డీజీఎంలు కె. చంద్రశేఖర్ రెడ్డి, ఎం. రమేష్, ఏజీఎంలు జి. యాదగిరి, జి. శ్రీనివాస్, సంగమేశ్వర్, ఎ. కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మల జగ్గారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మల్లన్న పాటీల్

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

స్టేట్ ఎలక్ట్రిసిటీ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఆత్మీయ కలయిక చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన టీజీఐఐసీ చైర్‌పర్సన్, మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి నిర్మల జగ్గారెడ్డిని కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి. సువర్ణ మల్లన్న పాటీల్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూజా కార్యక్రమంలో భాగంగా నాయకులు, యూనియన్ ప్రతినిధులు ఒకచోట చేరి పరస్పరం మర్యాద పూర్వకంగా పలకరించుకున్నారు. దీంతో కార్యక్రమ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు ఆత్మీయత వెల్లివిరిసింది. స్టేట్ ఎలక్ట్రిసిటీ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొని పూజల్లో భాగస్వాములయ్యారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. కార్యక్రమానికి హాజరైన నాయకులు పరస్పర పరిచయాలు, పలకరింపులతో ఆత్మీయతను పంచుకున్నారు. కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లన్న పాటీల్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డిని కలవడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచింది. రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో నాయకులు పరస్పరం కలుసుకోవడం ద్వారా పరిచయాలు, సంబంధాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమం ఆధ్యాత్మికతకు వేదికగా నిలవడంతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నాయకులు కలుసుకునే సందర్భాన్ని కల్పించింది.

అభివృద్ధి పనులు ప్రారంభం

-శాసనసభ్యులు సంజీవరెడ్డి

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని ఆకుల లింగాపూర్ గ్రామంలో శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎంజీ ఎన్ ఆర్ ఈజీఎస్ నిధుల ద్వారా రూ.10 లక్షలతో మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించడంతో పాటు, గ్రామంలో నిర్మించిన సీసీ సైడ్ డ్రెయిన్‌ను ప్రారంభించారు. అనంతరం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామీణ అభివృద్ధి, మహిళా సంక్షేమం, రైతులకు సహకారం, పేద కుటుంబాల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుక్మిణి హనుమాండ్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నీలం మధు ముదిరాజ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

జహీరాబాద్ ఎన్ఎంఆర్ యువసేన అధ్యక్షుడు బొయిని రవి

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ పదవి బిసి సామాజిక వర్గానికి చెందిన మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ కు బిసి కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలని ఎన్ఎంఆర్ యువసేన జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బొయిని రవి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ లను గుర్తించి ముదిరాజ్ సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. నీలం మధు ముదిరాజ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పెద్దలు ఎమ్మెల్సీ స్థానం కల్పించాలని కోరారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా శ్రమిస్తూ, అన్నా అంటే నేనున్నానంటూ నాయకుడు నీలం మధు ముదిరాజ్ అని గుర్తు చేశారు. బిసిలకు రాజకీయంగా అధిక ప్రధాన్యత కల్పించాలని కోరారు.

కబ్జాకు గురవుతున్న స్థలాలు కాపాడండి

రాజంపేట వాసులు కలెక్టర్ కు వినతి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

లే అవుట్ నెంబర్ 282/79 ఖాళీ ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం తొలగించి ప్రభుత్వ ఖాళీ స్థలం కాపాడాలని రాజంపేట వాసులు కోరారు. పట్టణం లోని రాజంపేట గాలి పోచమ్మ ఆలయం వద్ద ఉన్న సర్వే 374 /6 లో ఇందిరా కాలని లే అవుట్ నెంబర్ 282/79 లోనిఖాళీ ప్రభుత్వ స్థలం లో పట్టా భూలని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ధరణి లో పాస్ బుక్ లో పొంది అక్రమంగా 14 గుంట ల ఖాళీ ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తున్నారని రాజంపేట ఇందిరా కాలని గాలి పోచమ్మ కాలనీ వాసులు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఇట్టి అక్రమ నిర్మాణం పై 2022 నుండి తహసీల్దార్ నుండి జిల్లా కలెక్టర్ వరకు పలు మార్లు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. గత సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా వాణి లో ఫిర్యాదు చేస్తే కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, జాయింట్ ఇన్స్పెకస్ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు అధికారులు అక్రమ కట్టడాలను తొలగించి ప్రభుత్వ భూమి కాపాడడానికి చర్యలు తీసుకోక పోతే రాబోయే ప్రభుత్వ భూ పరిరక్షణ కోసం ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో రాజంపేట వాసులు ఈర్ల కృష్ణ, మాజీ కౌన్సిల్లర్ ది డ్డి విట్టల్, ధన్నారం ప్రశాంత్, కిరణ్ మున్నూరు కృష్ణ, టేకుల భూపాల్, పూజారి ప్రభాకర్, శ్రీధర్ అల్లూరి లక్ష్మణ్,మహేంద్ర విట్టల్ రెడ్డి సుప్పల శ్రీనివాస్ ధన్నారం మల్లేష్, ఆనందరావు, నాగరాజు, ఆగమయ్య, ముత్యం, జనార్దన్, శివ, భాను, భవాని, వడ్ల అశోక్, బిక్షపతి, మోహిద్దీన్, షాకీర్, జాఫర్ పాషా, నర్సింలు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా శేఖర్ గౌడ్

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర సేవదళ్ కాంగ్రెస్ పార్టీ మండలాల నూతన కమిటీ నియామించడం జరిగింది. గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంగా ముఖ్యంగా మండలాల సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ కమిటీలను నియమిస్తూ మొగుడంపల్లి సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శేఖర్ గౌడ్ ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ రఫీయొద్దిన్ ను ఎన్నికైయారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీ భాద్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు, జిల్లా సేవదళ్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సందీప్, ఉపాద్యక్షులు నర్సింలుకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలపితానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమాలు ప్రతి ఇంటికి తిరిగి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, అభివృద్ధిని వివరిస్తూ పార్టీ బలోపేతంపై కృషి చేస్తామని హామిఇచ్చారు.

మాతృత్వంపై శోభిత ఆసక్తికర వ్యాఖ్యలు!

తనకు ఎప్పటినుంచో ఒక కుటుంబం కావాలని ఉండేదన్న శోభిత

అవి జరగాల్సినప్పుడే జరుగుతాయని వెల్లడి

సమాజం అభిప్రాయాలు వాతావరణం లాంటివి అని వ్యాఖ్య

ప్రముఖ నటి శోభితా ధూళిపాళ తన వ్యక్తిగత జీవితం, మాతృత్వంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు ఎప్పటినుంచో ఒక కుటుంబాన్ని ప్రారంభించాలని కోరిక ఉందని, అయితే అలాంటివి జరగాల్సిన సమయంలో వాటంతట అవే జరుగుతాయని ఆమె అన్నారు. గతేడాది డిసెంబర్‌లో టాలీవుడ్ నటుడు నాగచైతన్యను వివాహం చేసుకున్న శోభిత, పెళ్లి తర్వాత తొలిసారి ఫ్యామిలీ ప్లానింగ్‌పై స్పందించారు.ఇటీవల 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలు పంచుకున్నారు. "నాకు ఎప్పటినుంచో ఒక కుటుంబం కావాలని ఉంది. కానీ దాని గురించి ఎక్కువగా ఆలోచించి ఒత్తిడి పెంచుకోను. ఎందుకంటే కొన్ని విషయాలు జరగాల్సిన సమయంలో వాటంతట అవే జరుగుతాయి" అని శోభిత వివరించారు. తన తొలి చిత్రం 'రామన్ రాఘవ్ 2.0' తో పరిశ్రమలోకి అడుగుపెట్టి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆమె తన కెరీర్, వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడారు.గతంలో తాను నటులను ఎప్పటికీ డేట్ చేయనని చెప్పిన విషయాన్ని కూడా శోభిత గుర్తుచేసుకున్నారు. అప్పట్లో తన చుట్టూ ఉన్న పరిస్థితులు, ఉదాహరణలను చూసి ఒక మూస అభిప్రాయానికి వచ్చానని, అందుకే అలా చెప్పానని అన్నారు. అయితే ఇప్పుడు తన ఆలోచనా ధోరణి పూర్తిగా మారిందని, కాలంతో పాటు అభిప్రాయాలు మార్చుకోవడంలో తనకు ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు.తన వ్యక్తిగత జీవితంపై ప్రజలు, మీడియాలో జరిగే చర్చల గురించి మాట్లాడుతూ.. "సమాజం అభిప్రాయాలు వాతావరణం లాంటివి. అవి నిరంతరం మారుతూ ఉంటాయి. వాటిని పట్టించుకోకుండా మన పని మనం చేసుకుంటూ ప్రశాంతంగా ఉండటమే ముఖ్యం" అని శోభిత పేర్కొన్నారు. ఆమె వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

బాలీవుడ్ ఇండస్ట్రీలో 'హిందూ ఫోబియా' ఉంది: ఏక్తా కపూర్

బొట్టు పెట్టుకుంటే

తాంత్రికురాలు

అన్నారన్న ఏక్తా కపూర్

మన జానపద కథలంటే ఇండస్ట్రీకి

చిన్నచూపు అని విమర్శ

గుడి నుంచి క్లబ్‌కు

వెళ్తే తప్పా? అని ప్రశ్న

ప్రముఖ బాలీవుడ్ నిర్మాత ఏక్తా కపూర్ సినీ పరిశ్రమపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ ఇండస్ట్రీలో 'హిందూ ఫోబియా' (హిందూ వ్యతిరేకత) బలంగా పాతుకుపోయిందని ఆమె ఆరోపించారు. ఇటీవల తన కొత్త చిత్రం 'ది వాన్' ప్రమోషన్‌లో భాగంగా రణ్‌వీర్ అలహాబాదియా పాడ్‌కాస్ట్‌లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.పాశ్చాత్య ఫాంటసీ, యానిమేషన్ చిత్రాలను పరిశ్రమ తేలికగా అంగీకరిస్తుందని, కానీ భారతీయ జానపద కథలు, పురాణాలు, సంస్కృతి ఆధారంగా సినిమాలు తీస్తే మాత్రం అసౌకర్యంగా ఫీలవుతుందని ఏక్తా కపూర్ అన్నారు. తన కెరీర్ ప్రారంభంలో నుదుట బొట్టు, చేతికి ధాగా (దారం) కట్టుకున్నందుకు తనను చాలామంది వింతగా చూశారని, 'తాంత్రికురాలు', 'ఫ్రీక్' అని పిలిచారని ఆమె గుర్తుచేసుకున్నారు.ఒకసారి గుడి నుంచి నేరుగా క్లబ్‌కు వెళ్లినప్పుడు కొందరు ఆశ్చర్యపోయారని, మత విశ్వాసాలు, ఆధునిక జీవనశైలి రెండూ కలిసుండకూడదా అని తాను ప్రశ్నించినట్లు ఏక్తా తెలిపారు. అయితే, ఇప్పుడు భారతీయ జానపద కథలకు ఆదరణ పెరగడం సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పాన్ ఇండియా సినిమా 'హైందవ' రిలీజ్ డేట్ వచ్చేసింది!

'హైందవ' విడుదల తేదీ నవంబర్ 27-కథానాయికగా కనిపించనున్న సంయుక్త

నాస్తికుడైన పోలీసు అధికారిగా హీరో పాత్ర

పురాతన ఆలయంలో విగ్రహాలు మాయమవడమే కథలో కీలకం

షూటింగ్ ముగింపు దశకు.. కొనసాగుతున్న పోస్ట్ ప్రొడక్షన్ పనులు

టాలీవుడ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హైందవ' విడుదల తేదీ ఖరారైంది. లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 27న థియేటర్లలోకి రానుంది. బుధవారం చిత్ర బృందం టీజర్‌ను విడుదల చేస్తూ ఈ విషయాన్ని ప్రకటించింది.మూన్‌షైన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త కథానాయికగా నటిస్తున్నారు. టీజర్ చూస్తే సినిమా కథ రంగాపురం అనే గ్రామం చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. అక్కడి పురాతన ఆలయంలో విగ్రహాలన్నీ ఒక్కసారిగా మాయమవుతాయి. అదే సమయంలో గ్రామంలో ఓ వ్యక్తి హత్యకు గురవుతాడు. దీంతో కథలో ఉత్కంఠ మొదలవుతుంది.ఆలయంలో మాయమైన విగ్రహాలు నిర్ణీత సమయంలో తిరిగి వస్తాయని ఆలయ పూజారి నమ్ముతాడు. మరోవైపు దేవుడి కన్నా మానవత్వాన్ని విశ్వసించే నాస్తికుడైన పోలీసు అధికారికి ఈ కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగిస్తారు. దీంతో విశ్వాసం, హేతుబద్ధమైన ఆలోచనల మధ్య సంఘర్షణతో పాటు అంతుచిక్కని పరిణామాలు కథలో ఆసక్తిని పెంచనున్నాయి.

నాస్తికుడైన పోలీస్ ఆఫీసర్‌గా బెల్లంకొండ

ఈ సినిమాలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నాస్తికుడైన పోలీసు అధికారిగా కనిపించనున్నాడు. టీజర్‌లో అతని పాత్రను శక్తిమంతంగా చూపించారు. సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, ఆలయ పూజారి పాత్రలో మహేశ్ మంజ్రేకర్ కనిపించనున్నాడు. సౌరభ్ సచ్‌దేవా, జేడీ చక్రవర్తి, శివాజీ రాజా, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు.మిస్టరీ, ఆధ్యాత్మికత, యాక్షన్ అంశాలను కలిపి దర్శకుడు లుధీర్ బైరెడ్డి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు టీజర్ సూచిస్తోంది. పురాతన ఆలయంలో విగ్రహాలు మాయమవడం, హత్య, వాటి వెనుక ఉన్న రహస్యం వంటి అంశాలు కథపై ఆసక్తిని పెంచుతున్నాయి.

ముగింపు దశలో షూటింగ్

మహేశ్ చందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా షూటింగ్ దాదాపు పూర్తి కావచ్చిందని, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా కొనసాగుతున్నాయని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకు శివ కామేశ్ డి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. హరీశ్ కన్నన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సామ్ సీఎస్ సంగీతం సమకూరుస్తుండగా, కార్తీక శ్రీనివాస్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. టీజర్‌తో ఆసక్తి రేకెత్తించిన 'హైందవ' నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది.

విజయ్ దేవరకొండ 'రణబాలి' సెన్సార్ పూర్తి.. U/A సర్టిఫికెట్‌తో విడుదలకు సిద్ధం

'తరతరాలుగా నిలిచిన కథ.. మనం తప్పక చూడాల్సిన ఒక లెజెండ్' అంటూ పోస్ట్ చేసిన సినిమా టీమ్

మన చరిత్రను సరిదిద్దే ఈ గొప్ప అనుభూతిలో పాల్గొనాలంటూ ప్రేక్షకులకు విజ్ఞప్తి

అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల చేస్తున్నట్లు ప్రకటన

చరిత్రలో మరుగునపడిన వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందిన పీరియాడిక్ డ్రామా

విజయ్, రష్మిక జోడీగా నటిస్తున్న మూడో సినిమా

యువ హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన చిత్రం 'రణబాలి' విడుదలకు సిద్ధమైంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్' (జదీఖీజ) నుంచి 'ఖ/ూ' సర్టిఫికెట్‌ను పొందింది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించింది.ఈ సందర్భంగా నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ, "తరతరాలుగా నిలిచిన కథ. మనం తప్పక చూడాల్సిన ఒక లెజెండ్. మన చరిత్రను సరిదిద్దే ఈ గొప్ప అనుభూతిలో అక్టోబర్ 16న పాలుపంచుకోండి" అంటూ రాసుకొచ్చింది. ఈ ప్రకటనతో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ ఈ చిత్రాన్ని పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా, బ్రిటిష్ కాలంనాటి నేపథ్యంలో తెరకెక్కించారు. 1854-1878 మధ్య కాలంలో జరిగిన, చరిత్ర పుస్తకాల్లో చోటు దక్కని కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. బ్రిటిష్ పాలకులు చరిత్రలో తప్పుగా ప్రచారం చేసిన కొన్ని ఘటనలను ఈ సినిమా ద్వారా వెలుగులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇది బయోపిక్ కాదని, అణచివేతకు గురైన చారిత్రక రికార్డులు, మౌఖిక కథనాల ఆధారంగా ఆ కాలాన్ని వెండితెరపై పునర్నిర్మించే ప్రయత్నమని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ 'రణబాలి' అనే శక్తిమంతమైన పాత్రలో కనిపించనుండగా, ఆయన భార్య 'జయమ్మ' పాత్రలో రష్మిక మందన్న నటిస్తున్నారు. ప్రముఖ హాలీవుడ్ చిత్రం 'ది మమ్మీ'తో గుర్తింపు పొందిన నటుడు ఆర్నాల్డ్ వోస్లూ, ఈ సినిమాలో సర్ థియోడర్ హెక్టర్ అనే ప్రతినాయకుడి పాత్రలో కనిపించనుండటం విశేషం.'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత విజయ్-రష్మిక జోడీగా నటిస్తున్న మూడో సినిమా కావడంతో ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పాన్-ఇండియా ప్రాజెక్టును టీ-సిరీస్ సమర్పిస్తోంది.

అభిమానుల ప్రేమకు రష్మిక బహుమతి.. 400 కుటుంబాలకు సాయం

3 నెలల పాటు నిత్యావసరాల ఖర్చును భరించనున్న రష్మిక

ఏడాది పాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు వెల్లడి

కుటుంబాలు డబ్బు ఆదా చేసి భవిష్యత్తుకు ఉపయోగించుకోవాలని ఆకాంక్ష

తన సేవాభావానికి జయమ్మ పాత్ర కూడా స్ఫూర్తి అని వ్యాఖ్య

చిన్న సాయంతోనూ జీవితాల్లో మార్పు తేవచ్చని పిలుపు

నటి రష్మిక మందన్న మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. ఆపదలో ఉన్న 400 కుటుంబాలకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చారు. మూడు నెలల పాటు ఆ కుటుంబాల నిత్యావసర సరుకుల ఖర్చును భరించనున్నట్లు ప్రకటించారు. తనలోని ఈ సేవాభావానికి 'రణబాలి' సినిమాలోని జయమ్మ పాత్రే స్ఫూర్తి అని వెల్లడించారు.

ఏడాది పాటు కొనసాగింపు

ఇప్పటివరకు తాను చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి బయటకు చెప్పలేదని రష్మిక తెలిపారు. అయితే తనను చూసి మరికొందరైనా సాయం చేసేందుకు ముందుకొస్తారనే ఉద్దేశంతో ఈ విషయాన్ని పంచుకున్నట్లు వివరించారు. ఒక్కోసారి 400 కుటుంబాలకు మూడు నెలల పాటు సాయం అందించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది పాటు కొనసాగిస్తానని వెల్లడించారు.

భవిష్యత్తుకు భరోసా

నిత్యావసర సరకుల కోసం ఖర్చు చేసే డబ్బు ఆదా అయితే, కుటుంబాలు తమ భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకోవచ్చని రష్మిక ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్న సాయం కూడా ఒకరి జీవితంలో మార్పు తీసుకురాగలదని పేర్కొన్నారు. పెద్ద మొత్తంలో సాయం చేయాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరూ తమకు వీలైనంతలో చిన్న అడుగుతో ప్రారంభించాలని పిలుపునిచ్చారు.

జయమ్మ పాత్రతో పోలిక

తాను పోషించే పాత్రలు తనపై ప్రభావం చూపుతుంటాయని రష్మిక చెప్పారు. 'రణబాలి'లో జయమ్మ పాత్రకు, తన నిజ జీవిత వ్యక్తిత్వానికి చాలా పోలికలు ఉన్నాయని తెలిపారు. అందులో ఈ సేవాభావం కూడా ఒకటని వివరించారు. అభిమానులు తనపై చూపిస్తున్న ప్రేమకు ప్రతిగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తానని పేర్కొన్నారు.

త్వరలో 'రణబాలి' విడుదల

రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. 1876-78 మధ్య మద్రాస్ ప్రాంతాన్ని కుదిపేసిన కరవు నేపథ్యంలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇందులో విజయ్ దేవరకొండ రణబాలిగా, రష్మిక జయమ్మగా నటిస్తున్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడే యోధుడి కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతోంది.